లిక్కర్ ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్



మాట్లాడుతున్న ఈటల రాజేందర్

బోడుప్పల్: అన్నింటిలో నంబర్ వన్ తెలంగాణ అని చెబుతున్నారు, కాని లిక్కర్ ఆదాయం విషయంలో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా మారిందని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బోడుప్పల్ ఆకృతి టౌన్‌షిప్, వివేకానందనగర్ కాలనీవాసులతో గురువారం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొని పలు విషయాలపై చర్చించారు. ఉత్తర ప్రదేశ్‌లో 24 కోట్ల మంది జనాభాకు రూ.35 వేల కోట్ల లిక్కర్ ఆదాయం వస్తుందని, అదే తెలంగాణలో 4 కోట్ల జనాభా ఉంటే రూ. 45 వేల కోట్ల ఆదాయం వస్తోందన్నారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ అనేక సమస్యలకు దారి తీసిందన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు లేనిపోని చిక్కులు ఎదురయ్యాయన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బోడుప్పల్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహస్వామి
ఆలయ బ్రహ్మోత్సవాలు



చీర్యాల దేవాలయంలో కొలువైన లక్ష్మీనృసింహస్వామి



కీసర: శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్‌లు తెలిపారు. శుక్రవారం నుండి 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

నేడు ఉప్పల్‌లో సీఎం రోడ్‌షో



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరమేశ్వర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు

ఉప్పల్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఉప్పల్‌లో రోడ్ షో ఉంటుందని ఆపార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. సాయంత్రం 6 గంటలకు ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ప్రారంభమై విటి కమాన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రజల నుద్దేశించి మాట్లాడనున్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ



బోడుప్పల్: రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేడిపల్లిలోని డిలైట్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహిస్తున్న బాలుర, బాలికల వసతి గృహానికి నిత్యావసర వస్తువులను వితరణ చేశారు. ఈసందర్భంగా రిలయబుల్ ట్రస్ట్ డైరెక్టర్ రవి మాట్లాడుతూ వేసవి కాలంలో ఆశ్రమాన్ని సందర్శించి మూడు నెలలకు సరిపడా బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర వస్తువులను అందజేసినట్లు తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూత



మల్కాజిగిరి: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తికి మానవసేవే మాధవ సేవ వాట్సప్ గ్రూప్ చేయూత నందించింది. ఆర్‌కెనగర్‌కు చెందిన నిరంజన్ గత మూడు సంవత్సరాలుగా కాలేయ సమస్యతో భాదపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రూప్ అడ్మిన్ కుమ్మరిరాజు గ్రూపు తరుపున 10 వేలు చేయూత నందించారు. కార్యక్రమంలో ఉదారి సత్యనారాయణ,నితిన్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



డీసీకి వినతిపత్రం అందచేస్తున్న ఎంహెచ్ఆర్ కాలనీవాసులు

అల్వాల్: ఓల్డ్ అల్వాల్ జొన్నబండకు చెందిన ఎంహెచ్ఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జీహెచ్ఎంసీ అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. కాలనీలోని పార్కును అభివృద్ధి చేయాలని, వీధి లైట్లు, తదితర సమస్యలను పరిష్కరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జి.సంతోష్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుధీర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్, సత్యనారాయణ, బుచ్చిరెడ్డి, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

మల్కాజిగిరి లోక్‌సభ స్థానం స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీప్రసాద్



ప్రచారం చేస్తున్న వైష్ణవీ ప్రసాద్

నాగోలు: ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోలు, బండ్లగూడ, ఉప్పల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.వైష్ణవీప్రసాద్ మాట్లాడుతూ...లోక్‌సభ నియోజకవర్గంలోని యువత, మహిళలకు స్థానిక పరిశ్రమల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం తన లక్ష్యమన్నారు. మహిళా సాధికారత కోసం, వారికి ఆదాయ వనరులు సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రచిస్తానని తెలిపారు. సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీవాసులు సంఘీభావం తెలిపారు. నాయకులు దుద్దు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వనాథం, కైలాశ్, రజని, సువర్ణ పాల్గొన్నారు.

ప్రచార హోరు

- ఎన్నికల వేళ జోరుగా ప్రచారం
- నాయకుల ఎత్తులు.. పైఎత్తులు
- కండువాలు మార్చుకుంటున్న నాయకులు
- విజయం కోసం ఎవరికి వారే ఆరాటం

ఎన్నికల రోజు సమీపిస్తున్న కొద్దీ ప్రచారం వేడెక్కుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు నువ్వా.. నేనా అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు రోడ్‌షోలు నిర్వహిస్తూ గెలిపించాలని కోరుతున్నారు.

బీఆర్ఎస్

బీఆర్ఎస్ వెంటే జనం



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

కుషాయిగూడ: నాలుగు నెలలకే కాంగ్రెస్ పార్టీ తీరుపై ప్రజలు విసిగిపోయారని, ఇప్పటికీ జనం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, తిరుమలనగర్, తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గతంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి గెలిపించాలన్నారు. అలాగే చర్లపల్లి డివిజన్‌లో రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాయకులు ఇంటింటి విస్తృత ప్రచారం చేశారు.

డిపాజిట్ల కోసమే బీజేపీ, కాంగ్రెస్ పోటీ



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు డిపాజిట్ల కోసమే పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుకుంటున్నాయని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్వీనగర్, ఓల్డ్ మల్లాపూర్, కాలనీల్లో ప్రచారం చేశారు. తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేసింది కేసీఆరేనన్నారు.

అల్వాల్‌లో నేతల ప్రచారం



అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి గురువారం అల్వాల్‌లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు.

రాగిడి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మల్లాపూర్: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట, శ్రీరాంనగర్, గాంధీనగర్‌లో గడపగడపకి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి జహంగీర్, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెనోఖర్,తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ..మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేయాలన్నారు.

కాంగ్రెస్

పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలి



నాచారంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్‌గౌడ్ ప్రజలను కోరారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలోని వీఎస్టీనగర్,శ్రీరాంనగర్, భవానీనగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. నాచారం డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట



చర్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని విద్యామారుతీనగర్, మధుసూదన్‌రెడ్డినగర్‌లో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి పట్నం సునీతారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల ముమ్మర ప్రచారం



ఉప్పల్ శాంతినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా గురువారం ఆపార్టీ నేతలు ఉప్పల్ శాంతినగర్ తదితర ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని బారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ నాయకులు



మైనంపల్లి సమక్షంలో పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు జీఎన్వీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు.

బీజేపీ

వారికి ఓట్లేస్తే గంగలోవేసినట్లే: ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

మల్కాజిగిరి: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేయడం అంటే గంగలో వేసినట్లేనని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆనంద్‌బాగ్ బృందావన్ గార్డెన్స్‌లో హైదరాబాద్, మేడ్చెల్,రంగారెడ్డి జిల్లా టూవీలర్ మెకానిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఈటల మాట్లాడుతూ బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇక్కడి సమస్యలపై అవగాహనలేదని, మన సమస్యలు పరిష్కరించేవారికే ఓటు వేయాలని కోరుకుంటామని ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్‌కుమార్, నరేంద్రయాదవ్‌లు వారి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

పోచారం: బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు.

బీజేపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం



కానాజీగూడలో ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

అల్వాల్: అల్వాల్ ఖానాజీగూడ ఇంద్రానగర్ కాలనీలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల పాదయాత్రకు గురువారం బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరై ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దేశంలో నరేంద్రమోదీ హవా కొనసాగుతోందన్నారు. నాయకులు రవికిరణ్, మాణిక్యరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మురళీ, నరేందర్‌రెడ్డి, సుజాత, పద్మిని, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

'రిజర్వేషన్లపై కాంగ్రెస్ అసత్య ప్రచారం'



గిరిజన సమ్మేళనంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

కుషాయిగూడ: బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని బీజేపీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి సిరిగార్డెన్స్‌లో గురువారం జరిగిన గిరిజన సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కలిగిన బీజేపీపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల అమలుపై బీజేపీ చిత్తశుద్ధిని ప్రజలు గమనించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

అట్టహాసంగా ఈటల రోడ్‌షో

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్‌లో జరిగిన ఈటల రోడ్ షో అట్టహాసంగా జరిగింది. మల్కాజిగిరి డివిజన్ కేశవనగర్ నుండి వినాయకనగర్ మీదుగా మౌలాలి వరకు నిర్వహించారు. రోడ్‌షోలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, వినాయకనగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి కార్పొరేటర్ సునీతాయాదవ్ రోడ్‌షోలో ఈటెల రాజేందర్‌తో పాటు ఉన్నారు.

రామంతాపూర్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశంలో సుస్థిర సుపరిపాలన సాధ్యమవుతుందని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు ఆధ్వర్యంలో ఓల్డ్ రామంతాపూర్ నుంచి ఇందిరానగర్ జెండా వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. ఈటల రాజేందర్‌తోపాటు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



రోడ్ షోలో పాల్గొన్న ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్

సాయినగర్‌లో కమాన్ వివాదం

దిమ్మెలను తొలగించిన జీహెచ్ఎంసీ అధికారులు



ఆందోళన చేస్తున్న సాయినగర్ కాలనీవాసులు

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, సాయినగర్ కాలనీలో కమాన్ వివాదం నెలకొంది. కమాన్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తు బుధవారం అర్ధరాత్రి కాలనీవాసులు ఆందోళనకు దిగి రోడ్డుపై బైఠాయించారు. వివరాల్లోకి వెలితే.. కాలనీలోని ఓ కుటుంబానికి చెందిన వ్యక్తులు తమ కుటుంబీకుల పేరుతో కమాన్ నిర్మించేందుకు పూనుకొని కమాన్ పనులను బుధవారం అర్ధరాత్రి సమయంలో మొదలుపెట్టారు. విషయం తెలిసిన కాలనీవాసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని కమాన్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా చేస్తున్న కమాన్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని నిర్మాణదారులకు పోలీసులు సూచించి కాలనీవాసులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ విషయంపై గురువారం సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీసీఎస్ ప్రతినిధులు కుషాయిగూడ పోలీస్‌స్టేషన్, కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



రమేష్ మృతదేహం

ఉప్పల్: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం .. పాతబస్తీ ఉప్పుగూడకు చెందిన అంచెటి రమేష్(70) ఉప్పల్ ఆదిత్య ఆస్పత్రి వెనకాల లేట్ మిషన్‌ను నడిపిస్తున్నాడు. గురువారం సాయంత్రం ఉప్పల్ నుంచి బోడుప్పల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. రమేష్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

Format C-1

(for candidate to publish in Newspaper-TV)

Declaration about Criminal Cases

(As per the Judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate	:	**LAXMA REDDY RAGIDI** H No. 1-5-9/1, STREET NO 8, GREEN HILLS COLONY, HABSIGUDA, UPPAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TELANGANA, PIN CODE 500007
Name of Political Party	:	BHARAT RASHTRA SAMITHI
Name of Constituency	:	**07-MALKAJGIRI PARLIAMENTARY CONSTITUENCY**

I, LAXMA REDDY RAGIDI, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1	**Hon'ble XVII ACMM, Nampally Hyderabad**	**Not yet Numbered**	**Pending**	**U/s. 324, 323, 504, 427, 506 of IPC Allegations of causing hurt, Provocation, Causing damage and loss, criminal intimidation etc.,**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed

Not Applicable